క్లుప్తంగా

అభివృద్ధి పనుల పరిశీలన

భువనగిరి : పట్టణంలోని పలు వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్, కౌన్సిలర్లు స్వాతిమహేష్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

బీబీనగర్: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ అన్నారు. మండలంలోని రాయరావు పేటలో శుక్రవారం రెండో విడత సబ్సిడీ గొర్రెల పంపిణీపై గొల్లకుర్మలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, సర్పంచ్‌లు సంతోషరమేష్, ప్రేమలతసుభాష్‌రెడ్డి, ఎంపీటీసీ విజయలక్ష్మిపాండురంగం, గొర్రెల పెంపకదారుల సంఘం మండల అధ్యక్షుడు సోం రమేష్, వెటర్నరీ వైద్యులు ఉష, సంపత్‌రెడ్డి పాల్గొన్నారు.

బొమ్మలరామారం : ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని చీకటిమామిడి గ్రామంలోని రైతు వేదికలో శుక్రవారం రెండో విడత గొర్రెల పంపిణీపై లబ్ధిదారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి జ్యోతి కుమార్, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, పశు వైద్యాధికారిణి సునీత, అఖిల,ఆర్‌ఐ వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

న్యాయ సలహా కేంద్రాన్ని వినియోగించుకోవాలి

రాజాపేట : వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని ఆలేరు మండల లీగల్ సర్వీస్ అథారిటీ చైర్మన్, జడ్జ్ సూర సుమలత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో వ్యవసాయ న్యాయ సలహా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి యాదగిరి గౌడ్, సర్పంచ్ ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, మండల, రైతు బంధు కోఆర్డినేటర్లు గౌటె లక్ష్మణ్, శ్రీనివాస్, ఎంపీటీసీ దాచేపల్లి రాజు, ఎస్‌ఐ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలి

చౌటుప్పల్ : రాజ్యాంగ పరిరక్షణకు నడుం బిగించాలని గొర్రెలు, మేకల పెంపకందారుల సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఉడుత రామలింగం అన్నారు. పట్టణ కేంద్రంలో శుక్రవారం పూలే, అంబేడ్కర్ జనజాతర సభ నిర్వహించారు. కార్యక్రమంలో రాగీరు కిష్టయ్య, బండారు నర్సింహ్మ, మద్దెపురం రాజు, కొండె శ్రీశైలం, గోశిక స్వామి, అంతటి అశోక్, గుర్రం నర్సింహ, ఎస్‌కె.మధార్, పుల్లయ్య, బాలరాజు, బీరప్ప, ఈదయ్య పాల్గొన్నారు.

అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలి

భువనగిరిటౌన్ : ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా అందరూ కలిసి కట్టుగా ఉద్యమించాలని భువనగిరి జిల్లా కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగారం అంజయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సామాజిక ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పూలే, అంబేడ్కర్ జన జాతర సభ నిర్వహించారు. సదస్సులో జిల్లా కన్వీనర్ బొలగాని జయరాములు, బట్టు రామచంద్రయ్య, జహంగీర్, నర్సింహ, శివలింగం, యాదయ్య, భాస్కర్, వెంకటేశం పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

యాదగిరిగుట్ట : మండలంలోని వంగపల్లికి చెందిన 9మందికి, పెద్దకందుకూర్‌కు చెందిన ఇద్దరికి మంజూరైన కల్యాణ లక్ష్మి చెక్కులను శుక్రవారం ప్రభుత్వ విప్ గొంగిడి సునితామహేందర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో రైతు బంధు జిల్లా డైరెక్టర్ మిట్ట వెంకటయ్య గౌడ్, వంగపల్లి ఎంపీటీసీ రేపాక మానిక మహేందర్, ఉపసర్పంచ్ స్వామి ఉన్నారు.

తుర్కపల్లి: మండలంలోని గంధమల్ల గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను శుక్రవారం బీఆర్‌ఎస్ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాగర్ల వాణిపరమేశ్, ఎంపీటీసీ లక్ష్మి, నర్సింహులు, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

గుండాల : మండలంలోని అంబాల గ్రామానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను సర్పంచ్ భాషిరెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదయ్య, మహేందర్‌రెడ్డి, సత్త య్య, మజ్జిగ సాయి, రాములు, ప్రశాంత్ పాల్గొన్నారు.

ఎక్స్‌గ్రేషియా చెక్కు..

చౌటుప్పల్ : ఇటీవల తాటిచెట్టుపై నుండి పడి మృతిచెందిన మండల పరిధిలోని పంతంగి గ్రామానికి చెందిన గీత కార్మికుడు సిద్దగోని రాములుకు కల్లుగీత కార్పొరేషన్ నుంచి మంజూరైన రూ. 25వేల చెక్కును శుక్రవారం బీసీ సంక్షేమ అధికారి యాదయ్య అందజేశారు. కార్యక్రమంలో రాగీరు కిష్టయ్య, బత్తుల లక్ష్మయ్య, మారగోని అశోక్, అంతటి అశోక్, లక్ష్మయ్య, జంగయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు .

నవోదయ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

భువనగిరి : నవోదయ పాఠశాలలో 2023–24 విద్యా సంవత్సరానికి 6వ తరగతిలో ప్రవేశ ప్రవేశ పరీక్ష శనివారం జరగనుంది. ఇందు కోసం అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష నిర్వహణకు 5 కేంద్రాలు ఏర్పా టు చేశారు. వీటిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భువనగిరి(216), ప్రభుత్వ ఉన్నత పాఠశాల గంజ్, భువనగిరి(174), జెడ్పీ ఉన్నత పాఠశాల, మోత్కూర్(149), ప్ర భుత్వ జూనియర్ కళాశాల, యాదగిరిగుట్ట(231), ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, రా మన్నపేట (175) ఉన్నాయి. పరీక్ష ఉదయం 11.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటలవరకు జరగనుంది. విద్యార్థులు గంట ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని పరీక్ష ని ర్వాహణ ఇన్‌చార్జ్ అమర లింగాచారి తెలిపారు.

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె



వలిగొండ : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



రాజాపేట : సమ్మెలో పాల్గొన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

భూదాన్‌పోచంపల్లి : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శులు రాజశేఖర్‌రెడ్డి, శ్రీకాంత్, శివ, శ్రీనివాస్, నరేశ్, నర్సింహ, సుభాష్ , రమేశ్, పరమేశ్, రజిత, సుమలత పాల్గొన్నారు.

బీబీనగర్: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సమ్మెకు ఎంపీపీ సుధాకర్ గౌడ్ సంఘీబావం తెలిపారు. కార్యక్రమంలో పలువురు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

రామన్నపేట : నాలుగేళ్ల ప్రొబేషన్ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జేఏసీ నాయకులు కోరారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అయ్యపరెడ్డి, స్వరూప, నరేష్, రసూల్, పావని, రమేష్, ఉమాశంకర్, విఠల్, పవన్, ఉపేందర్, వేణు, సుధ, శిరీష, రమాదేవి పాల్గొన్నారు.

అడ్డగూడూరు : నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శులు కె.కృష్ణయ్య, ఎండీ.ఇస్మాయిల్, నరేష్, వెంకటేష్, చంద్రశేఖర్, గిరిబాబు, శైలజ, అనిత, భాగ్యలక్ష్మి, శ్రీశైలం, నరేష్, వెంకటేష్, స్వామి, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరవధిక సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాను,హనుమాన్, సురేంద్ర నాథ్,రమాదేవి, భాను, స్వప్న, మల్లేష్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రాజాపేట : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు నవీన్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శుక్రవారం తలపెట్టిన నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు రేకులపల్లి భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్, గాంధీ, రాజమహేందర్ రెడ్డి, బిర్రు పవన్, గుజ్జ ఉమేష్, చక్రిధర్, లక్ష్మణ్, స్వర్ణ, మమత, మౌనిక, సిద్దు పాల్గొన్నారు.

తుర్కపల్లి: జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాస్, మహేందర్, సాయికుమార్, వెంకటేశ్, సాయిలు, శిరిష, కొండయ్య, జ్యోతి, సుప్రజ, చంద్రమౌళి ఉన్నారు.

సంస్థాన్ నారాయణపురం: జూనియర్ గ్రామ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఆ సంఘం ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. సమ్మెలో సంఘం నాయకులు సీహెచ్ మమత ,సుభాష్, నరేష్, పాండు, జ్యోతిర్మయి, లక్ష్మి, శ్రీశైలం, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ గంగారం, శ్రీశైలం, సువర్ణ, సంతోష , వినయ్ ఉషయ్య, దశరథ పాల్గొన్నారు.

వలిగొండ : జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వీసం నరేందర్ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్యదర్శులు చేపట్టిన సమ్మెలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో హుస్సేన్, శివ, నవనీత,సురేష్ రెడ్డి, మౌనిక, శ్రీనివాస్, స్వప్న, జలందర్ రెడ్డి, స్వరూప, శ్రీశైలం,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మోటకొండూర్: నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తి చేసుకున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యూలర్ చేయాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు శుక్రవారం సమ్మె నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందాల సాయి, శ్రీనివాస్, కోటేశ్వర్‌గౌడ్, శశిధర్‌రెడ్డి, అశోక్,మల్లేశం, స్వాతి, సోఫియా పాల్గొన్నారు.

గుండాల : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కార్యక్రమంలో శ్రీనివాసాచారి, రాజు, ప్రియాంక, బాలలక్ష్మి, విజయ, సరిత, డి.రాజు, సైదులు, రమేష్, నూరోద్దీన్, మధు, మౌనిక, నాగరాజు, రామ్‌నాయక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని మండల కేంద్రంలో శుక్రవారం నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు అంబోజు శేఖర్, సోలిపురం దామోదర్‌రెడ్డి, జనరంజన్, స్వాతి, స్వామి, విఘ్నేష్, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి



భువనగిరిటౌన్ : సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ కుడుదుల నగేష్

భువనగిరిటౌన్ : ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ కుడుదుల నగేష్ అన్నారు. శుక్రవారం జెడ్పీ కార్యాలయంలో వైద్య ఆరోగ్యం నాలుగవ స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అక్టోబర్‌లో ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందున 2, 3 నెలల వ్యవధిలోనే ఆలేరు మాత శిశు సంరక్షణ కేంద్రం ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదన సిద్ధం చేయాలన్నారు. జిల్లాలో మన ఊరు – మనబడి కింద 251 పాఠశాలలను ఎంపిక చేశారని అయితే అందులో 240 పాఠశాలల్లో పనులు ప్రారంభించినప్పటికీ కేవలం 33 పాఠశాలలు మాత్రమే పూర్తవడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. ప్రస్తుతం వేసవి సెలవులు నేపథ్యంలో ఎంపిక చేసిన పాఠశాలల పనులు పూర్తి చేయాలని సూచించారు. 1,2,7వ స్థాయి సంఘం సమావేశం (ఆర్థిక, పనులు, గ్రామీణాభివృద్ధి)మోటకొండూర్ జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డిప్యూటీ సీఈఓ శ్రీనివాస్‌రావు, జెడ్పీటీసీలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలి



మాట్లాడుతున్న ఎండీ జహంగీర్

ఆలేరురూరల్ : ప్రజా సమస్యలపై ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. ఆలేరు పట్టణ కేంద్రంలోని పద్మావతి గార్డెన్‌లో జరుగుతున్న రాజకీయ శిక్షణ తరగతులకు శుక్రవారం ముఖ్య అతిథి గా హాజరై మాట్లాడారు. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జాతీయ సంపదను గుజరాతి పెట్టుబడిదారులకు ధారాదత్తం చేస్తున్నాడని ఆరోపించారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీలు ఇచ్చిన మోదీ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడంతో ఉన్న ఉద్యోగాలు ఊడిపోయి యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌ఎస్‌ఎస్ అడుగుజాడల్లో నడుస్తున్న కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగ లక్ష్యాలను విస్మరించి మత తత్వ రాజ్య స్థాపన కోసం ముందుకు పోతున్నారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటి వరకు రూ. 50 వేల రూపాయలు కూడా మాఫీ చేయలేదని ఆరోపించారు. గంధమల్ల రిజర్వాయర్ వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు మాటూరి బాలరాజు, ఎంఏ ఇక్బాల్, వెంకటేష్, సత్యరాజయ్య, రమేష్, గణేష్, మల్లేషం, చంద్రశేఖర్, రాజేష్, శివ, నరేష్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



భూదాన్‌పోచంపల్లి : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

భువనగిరి : మండలంలోని సూరేపల్లి, బొల్లేపల్లి, అనంతారం, హన్మాపురం గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నరాల నిర్మల, పీఏసీఎస్ చైర్మన్ నోముల పరమేశ్వర్‌రెడ్డి, వైస్ చైర్మన్ మహేందర్, డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, నర్సింహ, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ సంజీవరెడ్డి, జెడ్పీటీసీ బీరు మల్లయ్య పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, జెడ్పీటీసీ కోట పుష్పలత మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్ రెడ్డి, సర్పంచులు కోట అంజిరెడ్డి, పీసర్ల మంజుల మహిపాల్‌రెడ్డి, దొడ్డి అలివేలు, రమావత్ రాములునాయక్, మన్నె పద్మారెడ్డి, అమృతధర్మారెడ్డి, యాదగిరి, సుధాకర్‌రెడ్డి, మాధవరెడ్డి ఉన్నారు.

అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం పీఏసీఎస్ వైస్ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గంగరాజు, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్రరమేష్, నాగమణిశ్రీనివాస్, మధు, మారోజు మల్లయ్య, గీతారాణి, శ్రీనివాసచారి, మాజీ ఉప సర్పంచ్‌లు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండలంలోని పలుగ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రె డ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, సత్యనారయణ, బాల్ నర్సింహ, కొండల్ రెడ్డి, ఎమధు సూదన్ రెడ్డి, ఈశ్వర్ గౌడ్, దామోదర్ గౌడ్, అరుణ ఆనంద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని సైదాపురం గ్రామంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో బీర్ల మహేష్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి కృషి



పశు వైద్యశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

మోత్కూరు : వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మున్సిపల్ కేంద్రంలోని అంగడీ ఆవరణలో కృషియల్ బ్యాలెన్స్ ఫండ్ నిధులు రూ.16.80 లక్షలు, ఎమ్మెల్యే స్పెషల్ ఫండ్ రూ.10 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాంతీయ పశు వైద్యశాల భవనాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ పరిధిలోని రాజన్న గూడెం గ్రామంలోని హజ్రత్ సయ్యద్ పక్కీర్ షావలి గుట్ట పైకి హైదరాబాద్‌కు చెందిన కాసగాని పక్కీరయ్య నిర్మించిన సుమారు 80 మెట్లను ఆయన ప్రారంభించారు. ఆయా కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్ చైర్మన్ బి.వెంకటయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కె.యాకూబ్‌రెడ్డి, కౌన్సిలర్లు గుర్రం కవిత, పురుగుల వెంకన్న, మలిపెద్ది రజిత, వనం స్వామి, దబ్బెటి విజయ, కళ్యాణ్‌చక్రవర్తి, కోఆప్షన్ సభ్యులు ఎం.డి.అబ్దుల్‌నబీ, గనగాని నర్సయ్య, షాహినిసుల్తానా, పోలినేని ఆనందమ్మ, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మినర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు టి.మేఘారెడ్డి, సీహెచ్.మహేంద్రనాథ్, ఎస్సీ, ఎస్టీ సెల్ జిల్లా మానిటరింగ్ మెంబర్ దాసరి తిరుమలేష్, చింతల విజయభాస్కర్‌రెడ్డి, ఎం.డీ.మజీద్, రమేష్ , బి.కళ్యాణ్‌చక్రవర్తి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కృష్ణ, వెటర్నరీ ఏడీ మోతిలాల్‌నాయక్, తహ సీల్దార్ షేక్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పు పనులు పూర్తి చేయించాలి

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని ప్రధాన రోడ్డు వెడల్పు పనులను త్వరగా పూర్తి చేయించాలని ఆర్‌అండ్‌బీ ఇంజనీరింగ్ అధికారులను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ఆదేశించారు. శుక్రవారం మోత్కూరు మున్సిపల్ సాధారణ సమావేశం చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కమిషనర్ సి.శ్రీకాంత్, కౌన్సిలర్లు వెంకన్న, కారుపోతుల శిరీష, లెంకల సుజాత, మల్లమ్మ, రజిత స్వామి, విజయ, కళ్యాణ్‌చక్రవర్తి, కవిత, కుమారస్వామి, ఆనందమ్మ, షాహినిసుల్తానా, అబ్దుల్‌నబీ, నర్సయ్య పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కులను కాలరాస్తున్న ప్రభుత్వాలు



మాట్లాడుతున్న ఉజ్జిని రత్నాకర్‌రావు

చౌటుప్పల్ : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయని ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి ఉజ్జిని రత్నాకర్‌రావు అన్నారు. శుక్రవారం పట్టణ కేంద్రంలో మే డే వేడుకలను సంబంధించిన ఆవిష్కరించారు. కార్యక్రమంలో టంగుటూరి రాములు, ఎస్‌ఏ.రెహ్మాన్, రామలింగం, బద్దుల సుధాకర్, వెంకటయ్య, లింగస్వామి, ఈశ్వర్, శ్రీకాంత్, శంకర్, యాదయ్య పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మే డేను ఘనంగా జరుపుకోవాలని బిల్డింగ్, అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రత్నాకరం కోటంరాజు అన్నారు. శుక్రవారం స్థానిక సీఐటీయూ భవనంలో ఆ సంఘం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో గొరిగె సోములు, భాగ్య, నర్సింహ, రామచంద్రం, కృష్ణ, వెంకటేశం పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : మే డేను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మాయ కృష్ణ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కార్మికులతో మే డే సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఉదరి రామచంద్ర, శంకరయ్య, యాదమ్మ, లక్ష్మమ్మ, లావణ్య, లక్ష్మి పాల్గొన్నారు.

మోత్కూరు: మే డే వారోత్సవాలను ఘనంగా జరుపుకోవాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. పాలడుగు సీపీఐ గ్రామ శాఖ సమావేశం శుక్రవారం నిర్వహించారు. చింతకింది సోమరాజ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో దడిపల్లి ప్రభాకర్, ముత్తమ్మ, పిట్టల చంద్రయ్య, గంగయ్య, లక్ష్మణ్, సైదులు పాల్గొన్నారు.

ఇక్కత్ డిజైన్లు ప్రింట్ చేసేవారిపై చర్యలు తీసుకోవాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లి ఇక్కత్ డిజైన్లలను పవర్‌లూమ్‌పై ప్రింట్ చేసి విక్రయిస్తున్న వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం పోచంపల్లి చేనేత టై అండ్ డై అసోషియేషన్ అధ్యక్షుడు తడక రమేశ్ ఆధ్వర్యంలో వరంగల్‌లోని ఏసీపీ బోనాల లక్ష్మణ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం ఎన్‌ఫోర్స్‌మెంట్ రాష్ట్ర అధికారి వెంకటేశంతో కలిసి వరంగల్‌లోని కాసం వెడ్డింగ్‌మాల్‌లో తనిఖీలలో పాల్గొన్నామని చెప్పారు. అయితే అక్కడ పవర్ లూమ్‌పై పోచంపల్లి ఇక్కత్ డిజైన్లలను ప్రింట్ చేసి విక్రయిస్తున్నట్లుగా గుర్తించామని పేర్కొన్నారు. పోచంపల్లి ఇక్కత్ డిజైన్లలకు పెటెంట్ హక్కు ఉందని, జీఐ యాక్ట్ ప్రకారం నకిలీ వస్త్రాలను తయారు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో చేనేత నాయకులు దోర్నాల శేషగిరి ఉన్నారు.

రైలు నుంచి జారిపడిన మహిళకు గాయాలు

భువనగిరి : ప్రమాద వశాత్తు రైలు నుంచి దిగే క్రమంలో కాలు జారి పడిన మహిళకు గాయాలైన సంఘటన రాయగిరి రైల్వే స్టేషన్ వద్ద గురువారం రాత్రి చోటుచేసుకుంది. 108 సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా బట్వారా మండలం సుల్తానాపూర్ గ్రామానికి చెందిన కవిత యాదాద్రిలో స్వామి వారి దర్శనం కోసం గురువారం సికింద్రాబాద్‌లో కాకతీయ రైలు లో ప్రయాణం చేసి రాయగిరి రైల్వే స్టేషన్‌లో దిగే క్రమంలో ప్రమాద వశాత్తు కాలు జారీ రైలుకు ప్లాట్‌ఫాంకు మధ్యలో కాలు ఇరుక్కుపోయింది. దీంతో కాలు కింది భాగం విరిగిపోయింది స్థానికులు గమనించి 108 సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న సిబ్బంది వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని చి భువనగిరిలోని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించినట్లు ఈఎంటీ చెడిపల్లి సైదులు, పైలెట్ శంకర్ తెలిపారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా

మోత్కూరు : మోత్కూరు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన అక్రమ రిజిస్ట్రేషన్ల విషయంలో కలెక్టర్ స్పందించి బాధ్యులైన ఇన్‌ఛార్జ్ సబ్ రిజిస్ట్రార్, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం అఖిలపక్షాల నాయకుల ఆధ్వర్యంలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, పట్టణ అధ్యక్షుడు రామచంద్రు గౌడ్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు రాజు, మనోహర్, నాగార్జున్‌రెడ్డి, మల్లారెడ్డి, నరేష్, మల్లేష్, అంజయ్య, అంజయ్య, టంగుటూరి వెంకన్న, ప్రకాష్, జంగ నాగయ్య, రవి, ఎ.నరసింహ్మ,పి.యాదగిరి, రమేష్ పాల్గొన్నారు.

దుర్గమ్మ ఆలయంలో చోరీ

గుండాల : మండలంలోని అంబాల గ్రామంలోని దుర్గామాత ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. వివరాల ప్రకారం ఆలయ పూజారి కలవ్వాల విజయ శుక్రవారం ఉదయం ఆలయానికి వెళ్లగా తాళం పగులగొట్టి ఉంది. దీంతో గ్రామస్తులకు, పోలీసులకు సమాచారం ఇచ్చారు. గత ఐదు సంవత్సరాలుగా హుండీలో ఉన్న డబ్బులతో పాటు అమ్మవారికి సమర్పించిన ముక్కు పోగు, బంగారం సుమారుగా 3 తులాలు, 3 కిలోల వెండితో పాటు రెండు బస్తాల గంటలు ఎత్తుకెళ్లినట్లు గుర్తించారు. పూజారి విజయ ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ యాకన్న కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కుక్కల దాడిలో లేగ దూడలు మృతి

గుండాల : వీధి కుక్కలు దాడి చేయడంతో లేగ దూడలు మృతి చెందిన సంఘటన మండలంలోని రామారం గ్రామంలో గురువారం రాత్రి చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన మలిపెద్ది రాజిరెడ్డి, ఎలగందుల అశోక్‌లకు చెందిన రెండు లేగ దూడలపై వీధి కుక్కలు దాడి చేయడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. అన్‌రెడ్డి వెంకట్‌రెడ్డికి చెందిన జర్సీ ఆవుపై దాడి చేసినట్లు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

చలివేంద్రం ప్రారంభం

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద మనోయోగ్ ఫౌండేషన్ సహకారంతో ప్యూచర్ క్రాప్ కేర్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో మజ్జిగ మల్లయ్య, మరాఠి శివ, జెట్ట కార్తీక్, నిర్వహకులు తవిటి స్వప్న, సోలిపురం శ్యామల, అలివేలు పాల్గొన్నారు.

సీపీఆర్ విధానంపై అవగాహన

అడ్డగూడూరు : సీపీఆర్ విధానంపై అడ్డగూడూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్‌కుమార్, మండల వైద్యాధికారి డాక్టర్ జి.ప్రవీణ్‌కుమార్, ఎంపీపీ దర్శనాల అంజయ్య, ఎస్‌ఐ ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

మోటకొండూర్: పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ అగ్రినెట్ వర్క్స్, సీబీజీఏ, సీఆర్‌ఎస్‌డీ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ ప్రతినిధులు సురపంగ శివలింగం, సోమశేఖర్‌లు డిమాండ్ చేశారు. మండలంలోని కాటేపల్లి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.

వాటర్ ఫిల్టర్ బహూకరణ

బీబీనగర్: మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీవీ శ్యామ్‌సుందర్‌రావు తన పీఆర్ ఫౌండేషన్ ద్వారా శుక్రవారం కూల్ వాటర్ ఫిల్టర్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌రెడ్డి, పిట్టల అశోక్, పొట్ట నవీన్, సుదర్శన్, గణేష్ పాల్గొన్నారు.

బొడ్రాయి మహోత్సవానికి విరాళం

మోత్కూరు : మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో శుక్రవారం జరిగిన బొడ్రాయి ప్రతిష్ఠాపన మహోత్సవానికి తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రూ.50వేల విరాళాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు పొన్నబోయిన రమేష్, మాజీ మార్కెట్ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి, రైతు బంధు కోఆర్డినేటర్ కొండా సోంమల్లు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి..

ఆత్మకూరు(ఎం): మండలంలోని ఇందిరానగర్‌లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీపోచమ్మ తల్లి దేవాలయం నిర్మాణానికి శుక్రవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్, రైతు సమితి జిల్లా సభ్యులు బీసు ధనలక్ష్మి దంపతులు రూ. 30,116లు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకన్న, శ్రీను, గట్టు శంకర్, చంద్రయ్య, కనకయ్య పాల్గొన్నారు.

దివ్యాంగులకు వీల్ చైర్లు అందజేత

బీబీనగర్ : మండలంలోని కొండమడుగు గ్రామంలోని దివ్యాంగులకు టీవీహెచ్‌ఎస్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కనకబోయిన నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం వీల్ చైర్లను అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ లతరాజేష్, వైస్ ఎంపీపీ గణేష్‌రెడ్డి, ఉప సర్పంచ్ కృష్ణవేణి, సుదర్శన్‌రెడి పాల్గొన్నారు.

ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి

వలిగొండ : హమాలీ కార్మికుల సంక్షేమానికి ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దాసరి పాండు అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని మార్కెట్ కార్యాలయంలో హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జంగయ్య, ఒలయ్య, వీరస్వామి, కిష్టయ్య, నర్సింహ, ప్రభాకర్ రెడ్డి, స్వామి, మల్లారెడ్డి, నవీన్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు వినతి

భువనగిరిటౌన్ : అక్రమ లే అవుట్లు, బ్లాస్టింగ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కమిషనర్ బి.నాగిరెడ్డికి శుక్రవారం వైఎస్సార్‌టీపీ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అతహర్ వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో షకీల్, సాయినివాస్, వాహేద్, రాకేష్ ఉన్నారు.

పబ్లిక్ రీడింగ్ రూమ్ పరిశీలన

భువనగిరి : పట్టణంలోని సింగన్న గూడెంలోని కమ్యూనిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన పబ్లిక్ రీడింగ్ రూమ్‌ను శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జడల అమరేందర్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా రీడింగ్ రూమ్‌లో ఏర్పాటు చేసిన పుస్తకాలు, ఆట సామగ్రిని పరిశీలించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయం కార్యదర్శి సుధీర్ ఉన్నారు.

ఉపాధి హామీ పనులపై సమీక్ష



మాట్లాడుతున్న అదనపు డీఆర్‌డీఓ నాగిరెడ్డి

మోత్కూరు : మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం మోత్కూరు, గుండాల, అడ్డగూడూరు మండలాల ఉపాధి హామీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో అడిషనల్ డీఆర్‌డీఓ నాగిరెడ్డి పాల్గొని మాట్లాడారు. కూలీలకు పని ప్రదేశంలో కొలతలు నిర్దేశించిన కొలతల ప్రకారం పని చేయించి కనీసం రూ.200 కూలీ గిట్టుబాటయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పని ప్రదేశంలో కూలీలకు ఓఆర్‌ఎస్ ద్రావణం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో గుండాల ఎంపీడీఓ శ్రీనివాస్, అడ్డగూడూర్ ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓలు ప్రేమలత, రవూఫ్‌అలీ, జనార్దన్‌రెడ్డి, ఏపీవోలు కరుణాకర్, ఇమాన్యుయల్, సాంకేతిక సహాయకులు, క్షేత్ర సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

హోటల్స్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు



తనిఖీలు నిర్వహిస్తున్న ఫుడ్ సేఫ్టీ అధికారులు

భువనగిరి : పట్టణంలోని హైదరాబాద్–వరంగల్ ప్రధాన రహదారిపై ఉన్న హోటల్స్‌లో శుక్రవారం ఫుడ్ స్టేఫ్టీ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా హోటల్స్‌లోని కిచెన్, స్టోర్ రూంలో ఉన్న ఆహార పదార్థాలను పరిశీలించారు. హోటల్స్ నుంచి ఆహారం శాంపుల్స్‌ను సేకరించి హైదరాబాద్‌లోని ల్యాబ్‌కు పంపారు. ల్యాబ్ రిపోర్టుల ఆధారంగా హోటల్స్ పై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి డాక్టర్ సుమన్ కళ్యాణ్, ఫుడ్ సేఫ్టీ అధికారి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కాలువల పనులు పూర్తి చేయాలి

రామన్నపేట : మండలంలోని ధర్మారెడ్డిపల్లి, పిల్లాయిపల్లి సాగునీటి కాలువల పనులు పూర్తి చేయాలని యాదాద్రి, నల్లగొండ జిల్లాల సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శులు యానాల దామోదర్‌రెడ్డి, లొడంగి శ్రవణ్ కుమార్ డిమాండ్ చేశారు. ఇంటింటికీ సీపీఐ, ప్రచారజాతలో భాగంగా శుక్రవారం రామన్నపేటలో జరిగిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి నర్సింహ, సహాయకార్యదర్శి రమేష్, లక్ష్మీనర్సింహ, వెంకటయ్య, మల్లయ్య, భగవంతం, సమ్మయ్య, యాదగిరి, ముత్తయ్య, అక్బర్, గాలయ్య, షరీఫ్, శంకర్, కృష్ణ పాల్గొన్నారు.

దివీస్ పరిశ్రమకు ఉత్తమ ప్రశంసాపత్రం అందజేత

చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామంలోని దివీస్ లేబోరేటరీస్ లిమిటెడ్ సంస్థకు ఉత్తమ ప్రశంసాపత్రం లభించింది. వరల్డ్ డే ఫర్ సేఫ్టీ అండ్ హెల్త్ ఎట్ వర్క్‌ను పురస్కరించుకుని రాష్ట్ర పరిశ్రమల శాఖ, నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ తెలంగాణ చాప్టర్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరబాద్‌లోని రవీంద్రభారతిలో బహుమతుల ప్రధానం చేశారు. ఉత్తమ భద్రత ప్రమాణాలు పాటించినందుకుగాను పరిశ్రమ ఇటీవలే జాతీయ స్థాయిలో భద్రతా అవార్డు–2022(సురక్షా పురస్కార్) సాధించింది. అందులో భాగంగా పరిశ్రమను అభినందిస్తూ రాష్ట్ర పరిశ్రమ శాఖా మంత్రి చామకూర మల్లారెడ్డి దివీస్ పరిశ్రమ ఈహెచ్‌ఎస్ జనరల్ మేనేజర్ బాలకిషోర్‌కు ప్రశంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పరిశ్రమల శాఖ చీఫ్ సెక్రటరీ రాణికుముదిని, పరిశ్రమల శాఖ డైరెక్టర్ రాజగోపాల్ పాల్గొన్నారు.